


కేశంపేట : ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్



శంకర్‌పల్లి లో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే యాదయ్య

# బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా ప్రచారం

- అభివృద్ధిని చూసి ఓటు వేయాలని కోరిన బీఆర్ఎస్ శ్రేణులు
- కాంగ్రెస్, బీజేపీల మాయ మాటలు నమ్మొద్దు
- ఎమ్మెల్యేలు అంజయ్యయాదవ్, యాదయ్య



కేశంపేట : సంగెం ఎన్నికల ప్రచారంలో నృత్యాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

కేశంపేట, నవంబర్ 03 : తెలంగాణపై సవతితల్లి ప్రేమను చూపుతున్న కాంగ్రెస్, బీజేపీ పార్టీల మాయ మాటలను ప్రజలు నమ్మొద్దని షాద్‌నగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అంజయ్యయాదవ్ అన్నారు. కేశంపేట మండలంలోని సంగెం, పుట్టోనిగూడ, కంకరాళ్లతండా, వేములనర్వ, చింతకుంటపల్లి, బలిజరాళ్లతండా, నాగుర్లగడ్డతండా, సుందరాపూర్, కాకునూర్ గ్రామాల్లో శుక్రవారం అంజయ్యయాదవ్‌తో పాటు నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అంజయ్యయాదవ్‌కు ఆయా గ్రామాల్లో మహిళలు, ప్రజలు ఘనంగా మంగళ హారతులు, పూలదండలతో స్వాగతం పలికారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ప్రజలను మభ్యపెట్టి అధికారం చేజిక్కించుకోవాలని చూస్తున్నాయని, గతంలో దేశాన్ని 55 ఏండ్లు పాలించిన కాంగ్రెస్, పదేండ్లుగా పాలిస్తున్న బీజేపీలు రాష్ట్రంలో చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. ప్రచారంలో బీఆర్ఎస్ కార్యకర్తలు ఆటలు, పాటలతో ప్రచారాన్ని హోరెత్తించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బీష్వ కిష్టయ్య, సర్పంచ్‌లు రేణుక, జగన్‌నాయక్, పార్వతమ్మ, రాములునాయక్, లక్ష్మమ్మ, పీఏసీఎస్ అధ్యక్షుడు జగదీశ్వర్‌గౌడ్, వైస్ ఎంపీపీ అనురాధ, మండల కోఆప్షన్ మెంబర్ జమాల్‌ఖాన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి, నాయకులు రాంబల్‌నాయక్, నారాయణరెడ్డి, లక్ష్మీనారాయణగౌడ్, గోపాల్‌రెడ్డి, పల్లె నర్సింగ్‌రావు, యాదగిరిరావు, పర్వత్‌రెడ్డి పాల్గొన్నారు.

### కార్యకర్తలకు అండగా ఉంటాం

నందిగామ : బీఆర్ఎస్ పార్టీ కోసం కష్టపడి పని చేసిన నాయకులు, కార్యకర్తలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. చేగూరు గ్రామానికి చెందిన నందిగామ ఎంపీపీ ప్రియాంక శివశంకర్‌గౌడ్ ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో చేగూరు ఉమ్మడి గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌ను శుక్రవారం కలిసి సంపూర్ణ మద్దతు పలికారు. స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీ మారే నాయకులతో పార్టీకి ఎలాంటి నష్టం జరగదని, చేగూరు ఉమ్మడి గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీకి సైనికుల్లా పని చేసే కార్యకర్తలు ఉన్నారని, గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌ను భారీ మెజారిటితో గెలించుకుంటామని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పార్టీలో కష్టపడి పని చేస్తున్న కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని, ప్రతి ఒక్కరికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామన్నారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేశ్, సర్పంచ్‌లు జట్ట కుమార్, బుయ్యని రజనీతా వీరేందర్‌గౌడ్, బండి నీలమ్మ, సంతోష, చేగూరు పీఏసీఎస్ చైర్మన్ అశోక్, మాజీ చైర్మన్ విఠల్, ఉప సర్పంచ్‌లు మధుగౌడ్, అంజమ్మగౌడ్, వార్డు సభ్యులు భాస్కర్‌గౌడ్, పెబ్బె రవి, దేవప్ప, శ్రీను, నాయకులు బుగ్గ నర్సింహ, మల్లేశ్, సాములయ్య, శ్రీనివాస్‌చారి సురేశ్‌గౌడ్, శివగౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

### జోరందుకున్న ఎన్నికల ప్రచారం

చేవెళ్ల రూరల్ : చేవెళ్ల మండల పరిధిలోని గ్రామాల్లో ఎమ్మెల్యే కాలె యాదయ్య అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు జోరుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. తంగడిపల్లి, మడికట్టు, తల్లారం, దుద్దాగు గ్రామాల్లో ఎంపీపీ విజయలక్ష్మీరమణారెడ్డి, జడ్పీటీసీ మాలతీకృష్ణారెడ్డి, సర్పంచ్‌లు అనూష, గూడెం సురేందర్‌తో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులకు ఓట్లు అడిగే అర్హత లేదని, బీఆర్ఎస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ప్రజల మనిషి బీఆర్ఎస్ ఎమ్మెల్యే, అభ్యర్థి కాలె యాదయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శివ ప్రసాద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మిట్ట వెంకట రంగారెడ్డి, వైస్ చైర్మన్ నర్సింహులు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్, నాయకులు బాల్‌రాజ్, కృష్ణారెడ్డి, ఎదిరె రాములు, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు శేరి శివారెడ్డి, శివనీలచింటు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, రామాగౌడ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు రాఘవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

### గెలుపుతో మరింత అభివృద్ధి

శంకర్‌పల్లి, నవంబర్ 3 : సీఎం కేసీఆర్ సహకారంతో నియోజకవర్గంలోని మండలాలు, గ్రామాలను ఎంతో అభివృద్ధి చేశానని, మరోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ చేవెళ్ల అభ్యర్థి, ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 2, 3, 7, 11, 12, 13, 14, 15వ వార్డుల్లో ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాల ఫలాలు అందుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ విజయలక్ష్మీ ప్రవీణ్‌కుమార్, ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి, జడ్పీటీసీ గోవిందమ్మ, పీఏసీఎస్ చైర్మన్ శశిధర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ పాపారావు, సర్పంచ్ సత్యనారాయణ, నర్సింహారెడ్డి, నాయకులు వెంకట్‌రెడ్డి, గోపాల్, వాసుదేవ్ కన్నా పాల్గొన్నారు.

### హ్యాట్రిక్ విజయం ఖాయం

కొత్తూరు : అంజయ్యయాదవ్ హ్యాట్రిక్ విజయం ఖాయమని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని కొత్తూరు తండా, వింటేజ్ వెంచర్, వినాయక కెమికల్స్ తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. షాద్‌నగర్ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని చెప్పారు. కొత్తూరు మున్సిపాలిటీ ఏర్పడిన తర్వాత అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. కారుగుర్తుకు ఓటేసీ బీఆర్ఎస్ అభ్యర్థి అంజయ్యయాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నాయకులు కోరారు. కార్యక్రమలో మున్సిపల్ వైస్ చైర్మన్ డోలి రవీందర్, కౌన్సిలర్ కొస్గి శ్రీనివాసులు, ఎంపీటీసీ రాజేందర్‌గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దేవేందర్‌యాదవ్, దయానంద్‌గౌడ్, బ్యాగరి యాదయ్య, వెంకటేశ్, రవినాయక్, జోగుబాల్‌రాజు, బి రాజు, రాఘవేందర్ యాదవ్, శ్రావణ్‌కుమార్, శంకర్, లక్ష్మయ్య, నరసింహా, శ్రీధర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**షాద్‌నగర్‌టౌన్ :** తెలంగాణ ప్రజల సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యమని షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, వైస్ చైర్మన్ ఎంఎస్ నటరాజ్ అన్నారు. మున్సిపాలిటీలోని 11,12వ వార్డులో కౌన్సిలర్లు అంతయ్య, జీ.టీ శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులతో కలిసి శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. షాద్‌నగర్ జరిగిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరిస్తూ కారుగుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే వై. అంజయ్యయాదవ్ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏనాడు ప్రజల క్షేమం గురించి ఆలోచన చేయలేదని, కేవలం ఓట్ల కోసం మాత్రమే ఇంటింటికీ తిరుగుతూ మాయమాటలు చెబుతున్నారని అన్నారు. అదేవిధంగా ఫరూఖ్‌నగర్ మండలం క మ్మదనంలో సర్పంచ్ నర్సింహులు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు సుధాకర్, శేఖర్, పాండురంగారెడ్డి, దిలీప్, సురేందర్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, కిరణ్‌కుమార్‌గౌడ్, హన్మంత్‌రెడ్డి, శ్రీకాంత్‌యాదవ్, శ్రీను, రవి, వెంకటేశ్ పాల్గొన్నారు.

## ప్రతిపక్షాల అడ్రస్ గల్లంతు ఖాయం

- జడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి



బీఆర్ఎస్‌లో చేరిన వారితో జడ్పీటీసీ అవినాశ్‌రెడ్డి

షాబాద్, నవంబర్ 3: అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్షాల అడ్రస్ గల్లంతవ్వడం ఖాయమని జడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం షాబాద్ మండల కేంద్రంలోని ఆయన నివాసంలో కుమ్మరిగూడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్తపల్లి వెంకట్‌రెడ్డి, మ్యాగూడెం హన్మంతులతో పాటు వారి అనుచరులు కొంతమంది బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీలకు భవిష్యత్ లేదని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో సీఎం కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. ప్రజలను ఓటు అడిగే హక్కు ఒక్క బీఆర్ఎస్ పార్టీకి మాత్రమే ఉందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గూడూరు నర్సింగ్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నక్క శ్రీనివాస్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ జడల రాజేందర్‌గౌడ్, సీనియర్ నాయకులు పోనమోని రమేశ్‌యాదవ్, మద్దూరు మల్లేశ్, మాజీ ఎంపీటీసీ పోచయ్యయాదవ్, మాజీ సర్పంచ్ పెద్దగోల్ల మల్లయ్య, పార్టీ గ్రామ అధ్యక్షుడు నక్క అవిలాశ్‌గౌడ్, పార్టీ నాయకులు సింగప్పగూడెం నర్సింహులు, సునుగంటి పాపిరెడ్డి, కుమ్మరి శ్రీను, బుక్క రవి, కృష్ణాయాదవ్, కుమ్మరి బాలయ్య తదితరులున్నారు.

## బీఆర్ఎస్‌లోకి వలసల జోరు



పార్టీలోకి ఆహ్వానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చేవెళ్ల రూరల్, నవంబర్ 3 : మండల పరిధిలోని చన్‌వెల్లి అనుబంధ గ్రామం ఇక్కారెడ్డి గూడె గ్రామానికి చెందిన 25 మంది కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఆర్ఎస్ పార్గీలో చేరారు. శుక్రవారం పార్టీలో చేరిన వారికి బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెద్దొళ్ల ప్రభాకర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రమణారెడ్డి, కృష్ణారెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సింహులు, సర్పంచ్‌లు గూడెం సురేందర్, సామ మాణిక్యరెడ్డి, వెంకటయ్య, మాజీ సర్పంచ్ పండరి, బీఆర్ఎస్ నాయకుడు రంగారెడ్డి పాల్గొన్నారు.

## కేంద్ర బలగాలతో పోలీసుల కవాతు

కొత్తూరు, నవంబర్ 3: ఈ నెల 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని శంషాబాద్ డీసీపీ నారాయణరెడ్డి అన్నారు. కొత్తూరు పట్టణంలో కేంద్ర బలగాలతో కలిసి పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ నారాయణరెడ్డి మాట్లాడుతూ స్వేచ్ఛాయుత ఎన్నికలకు పోలీస్ డిపార్ట్‌మెంట్ ఎంతో కృషి చేస్తుందని అన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాప్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఏసీపీ రాంమోహన్, కొత్తూరు సీఐ శంకర్ రెడ్డి, ఎస్ఐ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

**IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT CHEVELLA.**
**O.S.NO. 834 of 2022**
Between:
Smt.Penjerlla Ramulamma & Others … Plaintiffs.
AND
Smt. Penjerlla Jayamma & Others …Defendants
To:
1) Bandari Ananth Reddy, S/o. Late B.Amma Reddy, Aged 77 years, Occ: Agriculture, R/o. Chevella Village, Ranga Reddy District, TS. (Defendant No. 10)
2) Smt.BandariSangamma, W/o. Late Anthi Reddy, aged 86 years, Occ: Household, R/o. Chevella Village, Ranga Reddy District, TS. (Defendant No. 11)
The above named Plaintiffs had filed the above Suit O.S. No. 834 of 2022 on the file of the Hon'ble Junior Civil Judge, Ranga Reddy Dist, at: Chevella, The said suit O.S. No. 834 of 2022 is posted to 12-12-2023 for your appearance, before the said Hon'ble Court either in person or through an Advocate at 10-30 A.M. failing which the matter will be decided ex-parte.
(By order of the Court)
**Sd/- M/S. NAGA ANIL KUMAR, P.S. TEJAS**
ADVOCATES FOR PLAINTIFF
(O): Flat No. 214, Lingapur House, Himayathnagar, Hyderabad-29, TS.
Cell: 9849240738, 8885264330